**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 155, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 సోమవారం,20-11-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## 2023 స్కోచ్ అవార్డ్ అందుకున్న వ్యవసాయ శాఖ




**రాజధాని వార్తలు, డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయశాఖ ప్రత్యేక చొరవ తీసుకుని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తు రైతులకు పలువిధాల ప్రయోజనాన్ని కలుగచేస్తున్న ఈ క్రాప్ విధానానికి జాతీయ స్థాయిలో 2023 స్కోచ్ అవార్డ్ లభించిందని ,ఈ అవార్డును శనివారం 18/11/23 నాడు ఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో తీసుకోవటం జరిగిందని శ్రీ చేకూరు హరికిరణ్ ఐఏఎస్,వ్యవసాయ స్పెషల్ కమిషనర్ ,ఆంధ్ర ప్రదేశ్ వారు తెలిపారు.

సాంకేతికతను వినియోగించి ప్రజలకు మరింత దగ్గరగా సేవ చేస్తూ వున్న వివిధ ప్రభుత్వ విభాగాలు , సంస్థలను జాతీయ స్థాయిలో గుర్తించి ,వారికి ఈ స్కోచ్ అవార్డ్ ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారు డిజిటల్ ఆండ్రాయిడ్ సాంకేతిక ఈ క్రాప్ విధానం ద్వారా వాస్తవ సాగు రైతులను గుర్తించి పంట వివరములను నమోదు చేయటం ,జియో కోఆర్డినేట్స్ ఉపయోగించి ఖచ్చితమైన సమాచారాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. పంటసాగు నమోదును క్షేత్ర స్థాయిలో రైతుల భూమి,పంటసాగు వివరములను గ్రామ రెవెన్యూ మరియు గ్రామ వ్యవసాయ సహాయకుడు నమోదు చేసి ,ఆ సమాచారం సరి అయినదే అని వేలిముద్రల ద్వారా ధృవీకరించటం జరుగుతుందని తదుపరి వాస్తవ సాగు రైతు ఈ క్రాప్ లో నమోదయిన సమాచారం వాస్తవము,సరియినదే అని వేలిముద్రల ద్వారా లేదా %ఖూ% ద్వారా అంగీకరిస్తూ తన సమ్మతిని తెలుపుతూ ధృవీకరించడం అనే అంశం ఈ విధానములో అత్యంత పారదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

ఆ విధముగా నమోదు చేసిన సమాచారమును ఆమోదం కొరకు ప్రజా ప్రతినిధులు ,వ్యవసాయ మరియు సాగునీటి సలహా మండళ్ళ ,రైతులు తో గ్రామసభ ను నిర్వహించటం ,సామాజిక తనిఖీ నిమిత్తం ఆ ఈ క్రాప్ ముసాయిదా డేటా సమాచారాన్ని నోటీస్ బోర్డ్ లలో బహిరంగ ప్రదర్శన చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు .సామాజిక తనిఖీ నిర్ణీత సమయం లోపు వచ్చిన విజ్ఞప్తులు ,మార్పులు ,చేర్పులు ,తొలగింపులు అనే కూర్పుకు (ఎడిట్) సంబంధించి మార్పులు అయ్యిన తర్వాత ఫైనల్ జాబితాను ప్రదర్శించడం జరుగుతున్నది అని తెలిపారు.

దేశములో ఎక్కడ లేని విధముగా మన రాష్ట్రములో నూటికి నూరు శాతం పంటల సాగు వివరములను ఈ క్రాప్ విధానములో నమోదు చేయటం వల్ల ,ఈ డేటా సమాచారం వివిధ రైతు సంక్షేమ పథకాలు అయిన %ణతీ%. వైఎస్సార్ ఉచిత పంటల భీమా పథకం ,%ణతీ% వైఎస్సార్ సున్న వడ్డీ పంట ఋణాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్ట పరిహార పెట్టుబడి రాయితీ మరియు పంట కోసిన తరవాత పంట ఉత్పత్తిని కనీస మద్దతు ధరకు వివిధ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతు సాగు సంబంధించిన డేటా సమాచారాన్ని బదలా ఇంచటానికి ,అనుసంధాన ము చేయటానికి

ఈ క్రాప్ పంట సాగు డేటా సమాచారం ఒక కేంద్రీకృత సమాచార ప్లాట్ ఫామ్ (కేంద్రం) గా దోహదపడుతుందని తెలిపారు.

వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ఈ క్రాప్ విధానానికి జాతీయ స్థాయిలో స్కాచ్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, రైతులకు ప్రయోజనంగా వుండే ఈ విధానం మిగిలిన రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తున్నది అని తెలిపారు.

# జైత్రయాత్రగా రాజాంలో సాధికార బస్సు యాత్ర

- దేశ చరిత్రలో బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యత జగన్ తోనే సాధ్యమైంది - డిప్యూటీ సీఎం బూడి
- కులగణన చేయాలన్న సీఎం జగన్ నిర్ణయంతో వెనుకబడిన వర్గాలకు మరింత మేలు - స్పీకర్ తమ్మినేని
- జనం కోసం వైయస్ జగన్.. జగన్ కోసం జనం - ఎమ్మెల్యే కంబాల జోగులు
- ఇది బడుగుల ఆత్మగౌరవ యాత్ర... తరువాత టీడీపీపై దండయాత్ర - ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి
- టీడీపీ ఎప్పుడో కనుమరుగైంది - జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: వైయస్ఆర్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం పరిధిలోని బొద్దాం గ్రామంలో అశేష జనవాహిని విశేష స్వాగతం మధ్య జైత్రయాత్రగా సాగింది. అడుగడుగునా జనం బస్సు యాత్రలో వచ్చిన నేతలకు అపూర్వంగా స్వాగతించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని నాలుగున్నరేళ్లలో సాగించిన అభివృద్ధి పనులను నేతలు పరిశీలించారు. అనంతరం రాజాం జంక్షన్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉ ప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, స్పీకర్ తమ్మినేని సీతారామ్, ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కోఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కంబాల జోగులు, శంబంగి చినఅప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య,ధర్మాన కృష్ణదాస్, కళావతిలు హాజరయ్యారు.

**దేశ చరిత్రలో బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యత జగన్ తోనే సాధ్యమైంది - డిప్యూటీ సీఎం బూడి**

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ, దేశ చరిత్రలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ పాలనలోనే సామాజిక సాధికారత సాధ్యమైందని, వెనుకబడిన అనేక వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు బాలల చదవుల బాధ్యతను జగన్ తీసుకుని తన భుజస్కందాల మీద వేసుకున్నారని, రైతాంగానికి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలిస్తున్నారన్నారు. వచ్చే జనవరి నుంచి అవ్వా తాతాలకు పెన్షన్ రూ. 3 వేలు అందనున్నాయని, రెండు వేళ్ళు చూపిస్తున్న టీడీపీ నేతలకు మూడు వేలు అందనున్న నేపథ్యంలో మూడు వేళ్ల చూపించాలని పిలుపునిచ్చారు. ప్రతీ కుటుంబంలో అనేక మార్పులుచోటు చేసుకున్నాయని, ఈ సామాజిక సాధికారత ఎవరి వల్ల సాధ్యమైందో, జగన్ ఏ విధంగా సాధికారత సాధించారో ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు.

**కులగణన చేయాలన్న సీఎం జగన్ నిర్ణయంతో వెనుకబడిన వర్గాలకు మంరిత మేలు - స్పీకర్ తమ్మినేని స్పీకర్ తమ్మినేని సీతారామ్**

మాట్లాడుతూ..వైయస్ఆర్ సీపీ పాలనపై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు సామాజిక సాధికార జైత్రయాత్ర ద్వారా ప్రజలు సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. జనప్రవాహంలా బస్సు యాత్ర సభకు ప్రజలు తరలిరావడం సీఎం జగన్ పిలుపునకు ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు నిదర్శనమన్నారు. తాంద్ర పాపా రాయుడు పుట్టిన గడ్డ కాబట్టి ఈ ప్రాంతాల్లో అన్యాయాలు చేసిన వారిపై తిరగబడి ప్రజలు వైయస్సార్ సీపీని గెలిపించారన్నారు. కుల గణన జరగాలని కేబినెట్ లో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో బీసీలకు మరింత మేలు జరగుతుందని ప్రకటించారు. టీడీపీ హయాంలో విద్య,వైద్యం వంటి అనేక ప్రాధాన్య రంగాలను నిర్వీర్యం చేసారని, వైయస్ జగన్ ముఖ్యమంత్రి కాగానే అన్ని రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ సామాజిక విప్లవం తీసుకువచ్చారన్నారు. అవినీతి లేకుండా లంచగొండులకు చోటు ఇవ్వకుండా అనేక సంక్షేమ పథకాలను జగన్ బటన్ నొక్కి అర్హులైన



లబ్ధిదారులకు నేరుగా అందచేస్తూ, జీవన ప్రమాణాలు పెంచుతుండటం అభివృద్ధి కాదా అని తమ్మినేని ప్రశ్నించారు. పేదలకు ఆర్థిక సాధికారత వైయస్ జగన్ పాలనలో కలగడంతో కొనుగోలు శక్తి పెరిగి దేశంలోని జీడీపీలో గణనీయ వృద్ధి సాదించడమే కాకుండా, అనేక రంగాల కేంద్ర సూచీల్లో కూడా మెరుగైన స్థానాల్లో రాష్ట్రం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు చంద్రబాబు హయాంలో జరిగిన అవినీతిని గుర్తించి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నాయని, అయినా సరే ఆ పార్టీ శ్రేణులు కడిగిన ముత్యం అంటూ చంద్రబాబును చెప్పుకోవడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేసారు.

**జనం కోసం జగన్.. జగన్ కోసం జనం - ఎమ్మెల్యే కంబాల జోగులు**

రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ.. పార్టీకతీతంగా కుల మతాలకు అతీతంగా అర్హులైన పేదలకు 1970 కోట్లు రాజాం నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ కేటాయింపులు చేసారని అన్నారు. చంద్రబాబు పాలనలో నియోజకవర్గంలో పేదలకు అన్యాయం చేయడమే కాకుండా ఎక్కడా ఎటువంటి అభివృద్ధి కూడా చేయలేదని మండిపడ్డారు. వైయస్ జగన్ పాదయాత్రలో ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ మ్యానిఫెస్టో రూపొందించి దానిని పవిత్ర గ్రంథంగా గుర్తించి అమలు చేస్తున్నారని వివరించారు. ఆత్మహత్యలు, ఆకలి చావులు, శాంతిభద్రతలకు విఘాతం వంటి అంశాలకు చోటు లేకుండా జగన్ పాలన చేస్తున్నారని, సామాజిక సాధికారితను ప్రజలు గుర్తించి అన్ని ప్రాంతాల్లో విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. ప్రజల కోసం వైయస్ జగన్ ఉన్నారు.. వైయస్ జగన్ కోసం జనం అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

విజయనగరం జిల్లా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ వైయస్ జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి బడుగుల ఆత్మాభిమానాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ ..వైయస్ఆర్ సీపీ బస్సు యాత్ర ను గాలి యాత్ర అని లోకేశ్ అంటున్నారని, ఇది బీసీల ఆత్మగౌరవ యాత్ర, టీడీపీ పై చేసే దండయాత్ర, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చేసే జైత్రయాత్ర అని తెలుసుకోవాలని మండిపడ్డారు.

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సామాజిక అభివృద్ధి చేస్తున్న జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాత ఆ పార్టీ కనుమరుగైందని విమర్శించారు.

## ఘనంగా బీసీవై రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై

**రాజధాని వార్తలు, మంగళగిరి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై పార్టీ ఈ ఏడాది జులై 23వ తేదీన ఆవిర్భావి ఛిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటు చేసిన బీసీవై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్ర యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు.

రాష్ట్రం విడిపోయాక అధికారం చేపట్టిన పార్టీలు రాష్ట్రాన్ని దోసుకు తిన్నాయని విమర్శిచారు. పార్టీ ని బలోపేతం చేస్తూ వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై పై పోరాటం చేస్తున్నాం.. వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు దోపిడీ చేస్తున్నారని రామచంద్ర యాదవ్ అన్నారు. విజయవాడ టు పులివెందుల వెళ్లి పోలీస్ స్టేషన్ లో సీఎం జగన్ పై కేసు నమోదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.-జగన్ తో పాటు ఆ పార్టీ నేతలు అందరిపై కేసులు పెట్టి అక్రమాలకు అడ్డు కట్ట వేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి మా సత్తా చాటుతామన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి ...



- ఏ పి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ..
- కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం శుక్రవారంసాయంత్రం విచ్చేసిన ఏ పి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**రాజధాని వార్తలు డెస్క్:** ఛైర్మన్ ను చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకనాథం, అశోక్ కుమార్ లు కాణిపాకం అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల కు న్యాయం జరిగేలా ఇళ్ళ స్థలాల కేటాయింపు పై నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంఘాలు ఇస్తున్న సమస్యల వినతులను క్రోడీకరించి ప్రభుత్వం కు నివేదికలు పంపుతానని ఆయన హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వీర రాఘవులునాయుడు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల గుండె చప్పుడు జగనన్న

తణుకు: సామాజిక సాధికార బస్సు యాత్రతో తణుకు దద్దరిల్లింది. భారీ జనసందోహం నడుమ బస్సుయాత్ర సాగింది. అడుగడుగునా వైయస్సార్‌సీపీ జెండాలతో హోరెత్తగా ఇసకేస్తే రాలనంతగా ప్రజలు తరలి వచ్చారు. ఉరిమే ఉత్సాహంతో నేతలు ప్రసంగించారు. జగనన్న కటౌట్లు, జగన్ నామస్మరణతో పట్టణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, జోగి రమేష్, మేరుగ నాగార్జున, కొట్టు సత్యనారాయణ, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్, నందిగం సురేష్, మండలి చైర్మన్ మోషేన్ రాజు, సినీ నటుడు ఆలీ తదితరులు పాల్గొన్నారు. సభలో వక్తలు...

మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.

- దేశ చరిత్రలో పేద ప్రజల కోసం ఆలోచించిన సీఎం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం ఆలోచించిన సీఎం.. బలహీన వర్గాల కుటుంబాలు బాగుండాలని కోరుకొనే సీఎం జగనన్న.
- ఆయన సీఎం అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల స్థితిగతులు మారాయి. ముందెన్నడూ లేని విధంగా ఈ కులాలు బాగుపడ్డాయి.
- ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్న వ్యక్తి, బీసీల తోకలు కత్తిరిస్తానన్న వ్యక్తి, బీసీలు జడ్జిలుగా పనికి రారన్న వ్యక్తి చంద్రబాబు.
- రూ.2.40 లక్షల కోట్లు పేద ప్రజలకు ఆశ్రిత పక్షపాతం లేకుండా, అర్హతే ప్రామాణికంగా ఇచ్చిన జగనన్న. ఇందులో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందింది.
- 2.07 లక్షల ఉద్యోగాల్లో, ఇంటి పట్టాల పంపిణీలో, పేదవాడి చదువుల్లో అగ్ర తాంబూలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే.
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ 648 వాగ్దానాలిస్తే, ఒక్క వాగ్దానం నెరవేర్చలేదు. మళ్లీ వస్తున్నారు.
- జగనన్న రాష్ట్రంలో పేద ప్రజల గుండె చప్పుడు. అలాంటి సీఎంను కాపాడుకోవాలి.

హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ....

- నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో సామాజిక సాధికారత సాధించాం.
- సామాజిక న్యాయం అనేది కేబినెట్‌లోనే కాదు.. కింది స్థాయిలో ఉన్న ప్రతి కుటుంబంలో జరిగింది.
- జ్యోతిరావు పూలే ఆలోచనలతో, జగ్జీవన్ రామ్ పరిపాలన దక్షతతో జగనన్న చక్కటి పాలన అందిస్తున్నారు.
- గత ప్రభుత్వాల్లో ఎప్పుడైనా అమ్మ ఒడి పథకం ఉందా?
- మన బిడ్డల్ని చదివించేందుకు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక, గోరు ముద్ద, నాడు-నేడు ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు.
- ఓటు హక్కులేని పిల్లల కోసం కూడా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్న జగనన్న.

## రాబోవు ఎన్నికలల్లో స్థానిక సంస్థల ప్రతినిధులు సత్తా చూపాలి-డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

రాజధాని వార్తలు, రాజమండ్రి: స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ సత్తా చూపి ఓడించడం తథ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి పేర్కొన్నారు.

ఈనెల 19వ తేదీ ఆదివారం రాజమండ్రిలో హొటల్ జగదీశ్వరి హాలులో స్థానిక ప్రభుత్వాల సాధికారతపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రసంగిస్తూ ఐదు వేల సంవత్సరాల క్రితం నుండి కొనసాగుతున్న గ్రామీణ పంచాయతీ వ్యవస్థను నేటి వైకాపా ప్రభుత్వం నిర్జీవంగా మార్చిందన్నారు. పంచాయతీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచులకు నిధులు, విధులు, అధికారాలు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. 14, 15వ కేంద్ర ఆర్థిక సంఘం నిధులను దారి మళ్ళించడం క్షమించరాని నేరమని వివరించారు. వాలంటీర్లు గ్రామ, వార్డు సచివాలయల సమాంతర వ్యవస్థల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంకు మంగళం నేటి వైకాపా ప్రభుత్వం పలికిందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ సర్పంచులకు సచివాలయాలలో స్థానం లేదని వాలంటీర్లు వైకాపా కార్యకర్తలుగా వ్యవహరించడం వలన స్థానిక సంస్థల ప్రతినిధులకు విలువ లేకుండా పోతుందన్నారు. గ్రామపంచాయతీలు నేడు పారిశుధ్య కార్యక్రమాలను అమలు చేయలేని దీన దుస్థితి లో వున్నాయన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించినా స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వాలుగా కొనసాగానీయడం లేదన్నారు. గ్రామ స్వరాజ్య సాధన కోసం మరో స్వాతంత్ర ఉద్యమం రాజకీయాలకు అతీతంగా నిర్వహించాలన్నారు. సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ప్రసంగిస్తూ గ్రీన్ అంబాసిడర్ల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం మానివేసి పంచాయతీలపై భారం మోపుతుందన్నారు. సచివాలయాల ద్వారా వచ్చే ఆదాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటూ వాటి నిర్వహణ వ్యయాలను పంచాయతీలపై మోపడం దారుణం అన్నారు 3.6 కోట్ల గ్రామీణ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక సంస్థల ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం




నిర్లక్ష్యం చేయడం తగతన్నారు.

పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య భావాలను పౌర హక్కులను కాలరాస్తూ పరిపాలించడం శోచనీయమన్నారు. రాజ్యాంగ లోని 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు వెంటనే బదలాయించాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు లేక గ్రామీణ వ్యవస్థ కునారులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటి పాకమధు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమారి, నగర కార్యదర్శి మురళీధర్, సర్పంచల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్ర తదితరులు ప్రసంగించారు.

### తడ లో ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం..

సూళ్లూరుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం నాడు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలం, మాంబట్టు లోహౌ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం కార్యక్రమానికి విచ్చేయనున్నారు. మహేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో (రూ.122కోట్లు) పులికాట్ పూడికతీత, శ్రీ చెంగాలమ్మ ఆలయం వద్ద నూతన బ్రిడ్జి పునర్నిర్మానం 35కోట్లు పనులకు ,ప్రారంభం చేయడానికి వస్తున సంధర్భంగా హెలిప్యాడ్, సభాస్థలి, కాన్వాయ్ వెళ్ళే మార్గం, రోడ్లకు ఇరువైపుల జనాలు కోసం ఏర్పాట్లును కట్టుదిట్టంగా ఏర్పాట్లు జరుగుతుంది. మాంబట్టు లో హెలిప్యాడ్, పక్కనవే మీటింగుఏర్పాటుకు సంబందించి అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు, నాలుగు రోజులుగా అహర్నిశలు శ్రమించి విజయవంతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాం దగ్గరుండి ప్రతి రోజు శ్రీమంత్ రెడ్డి, నాయకులు పర్యవేక్షణ చేస్తున్నారు. హెలిప్యాడ్, సభాస్థలి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి నాయకులు సోమవారం సీఎం పర్యటన దృష్ట్యా తడ,మాంబట్టు వద్ద హెలిప్యాడ్ సభాస్థలి, రోడ్ మార్గంలో వెళ్ళే ఏర్పాట్లు పరిశీలించారు.

## పెన్షన్ కోసం 30 కి.మీ. పాకుతూ వెళ్లిన వృద్ధ మహిళ



**రాజధాని వార్తలు, డెస్క్:** దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని గప్పాలు చెప్పడమేకాని, సామాన్యులకు ఎప్పుడూ అది అందని ద్రాక్షాయేనని ఈ ఘటన తెలుపుతోంది. ఒడిస్సాలోని సుందర్‌గఢ్ జిల్లాలో 68 ఏళ్ల దివ్యాంగ మహిళ తన పెన్షన్ డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లేందుకు పడరాని కష్టాలు పడింది. సుమారు 30 కిలోమీటర్లు ఆమె అరచేతులు, కాళ్లతో నడుస్తూ, పాకుతూ వెళ్లిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత వృద్ధ మహిళ కుష్టు వ్యాధితో బాధపడుతోంది. కాళ్లకు తీవ్రమైన గాయాలతో నడవలేకపోతోంది. కానీ, ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బులు తీసుకోవాలంటే తప్పక బ్యాంక్‌కు వెళ్లాల్సి రావటంతో, మట్టి, రాళ్లు తేలిన రోడ్డుపై చేతులు, మోకాళ్లపై నడుచుకుంటూ వెళ్లింది. ఒడిశాలోని గిరిజనులు అధికంగా ఉండే సుందర్‌గఢ్ జిల్లాలో ఈ హృదయ విదారక ఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ మహిళ గ్రామంలోని సాంప్రదాయ వైద్యుడి వద్ద చికిత్స తీసుకుంటోందని, అతనికి డబ్బు చెల్లించడానికి, ఆ మహిళ తన పెన్షన్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడానికి 'జన సేవా కేంద్రానికి' వెళ్లింది. అయితే, ఆమె బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు అనుసంధానం కాలేదని సేవా కేంద్రం అధికారులు ఆమెను వెనక్కి పంపించేశారు. మరో మార్గం లేకపోవడంతో వృద్ధ మహిళ తన ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడానికి 30 కిమీ పాకుతూ వెళ్లింది. బ్యాంకుకు వెళ్లే దారిలో ఓ సామాజిక కార్యకర్త ఆమెను గుర్తించి సహాయం అందించినట్టుగా తెలిసింది. సామాజిక కార్యకర్త ఆమెకు తన ఖాతా నుండి 1000 రూపాయలు విత్‌డ్రా చేసి ఇచ్చి, ఆమెను తిరిగి తన గ్రామానికి చేరేలా ఏర్పాటు చేశాడు. ఇక సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ కావటంతో నెటిజన్లు సైతం పెద్ద సంఖ్యలో స్పందించారు. పెన్షన్ పంపిణీ అధికారులు, సిబ్బంది పనితీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

వాస్తవానికి బ్యాంకింగ్ సేవలు కూడా ప్రజల వాకిట్లోకే వచ్చి చేరుతున్నాయి. ఖాతాదారులు ఏజెంట్ల సహాయంతో ఇంటి వద్దే బ్యాంకింగ్ సౌకర్యాలను పొందేలా సరికొత్త కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. డోర్ స్టెప్ బ్యాంకింగ్ పథకం ద్వారా నగదు డిపాజిట్, విత్ డ్రా, ఆర్థికేతర లావాదేవీలతో పాటు ఆర్థిక లావాదేవీలు కూడా నిర్వహించుకోవచ్చు.అయితే, ఇవన్నీ కేవలం వినటానికి, చర్చించుకోవటానికి మాత్రమే అన్నట్టుగా ఈ ఘటన చెబుతోంది.




RAJADHANIVARTALU.COM




## ఇంధన సామర్థ్య రంగం పెట్టుబడుల్లో - ఏపీ ముందంజ

- **రెండేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ఆధారంగానే ఈ పథకానికి కేంద్రం రూపకల్పన**
- **ఇంధన సామ్యర్థరంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానం**

**రాజధాని వార్తలు, డెస్క్:** ఆంధ్రప్రభ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఏపీ దేశానికి మార్గనిర్దేశం చేస్తోంది. గత నాలుగేళ్లుగా అనేక రంగాల్లో పలు జాతీయస్థాయి అవార్డులను, గుర్తింపును దక్కించుకున్న ఆంధ్రప్రదేశ్.. కేంద్రప్రభుత్వ నిర్ణయాలను సైతం ప్రభావితం చేస్తోంది. దీనికి ప్రత్యక్ష నిదర్శనమే కేంద్ర విద్యుత్‌శాఖ ప్రవేశపెడుతున్న పరిశ్రమలకు వడ్డీ రాయితీ పథకం.

దేశవ్యాప్తంగా పరిశ్రమల్లో ఇంధన సామర్థ్య కార్యక్రమాలను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా నూతన సాంకేతిక విధానాలను అవలంభించే పరిశ్రమలకు, అవి తీసుకున్న రుణాలపై చెల్లించే వడ్డీలో కొంత రాయితీగా ఇచ్చేందుకు కేంద్ర ఆర్థికశాఖ సహకారంతో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ)తో కలిసి కేంద్ర విద్యుత్‌శాఖ ఈ పథకాన్ని తీసుకొస్తోంది.

ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 12 వేల కోట్లు కేటాయించారు. ఇందులో 6 వేల కోట్లను విద్యుత్ పొదుపు చర్యలను అమలు చేసే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు కేటాయించింది. ఇటీవల హైదరాబాద్‌లో జాతీయ ఎనర్జీ ఎఫిషియెంట్ సమ్మిట్-2023 జరిగింది.. రెండేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల ఆధారంగానే ఈ పథకానికి కేంద్రం రూపకల్పన చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇంధన సామ్యర్థరంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

ఇదిలా వుండగా దేశంలోనే తొలి ఇన్వెస్ట్‌మెంట్ బజార్‌ను విశాఖపట్నంలో నిర్వహించిన ఏపీ ఇంధన సామర్థ్య ప్రాజెక్టుల్లో రూ.430 కోట్ల పెట్టుబడులను సాధించింది. ఏపీని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లోను ఈ తరహా సదస్సులు నిర్వహించగా మొత్తం రూ.2,500 కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం విశేషం. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పారిశ్రామిక రంగానికి ప్రత్యేక వడ్డీ రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి బీజం వేసింది.

జి-20 సమ్మిట్‌లో ప్రపంచదేశాల నేతలు ఆశించిన నేపథ్యంలో దేశంలో 2050 నాటికి కర్బన ఉద్గారాలు లేకుండా చేయాలనే లక్ష్యానికి ఈ పథకం దోహదపడనుంది. 2021-22లో బీఈఈ చర్యలతో 27.75 ఎంటీవోఈ ఇంధనం ఆదా అయింది. 130.21 బిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపు చేయడం జరిగింది.. 175.22 మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగారు. అలాగే పెర్ఫార్మ్, అచీవ్ అండ్ ట్రేడ్ (పాట్) పథకం ద్వారా ఈ ఏడాది మార్చి నాటికే 13 రంగాల్లో సుమారు 26 ఎంటీవోఈ ఇంధనాన్ని ఆదా చేయడమేగాక 70 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించడం జరిగింది.

# అయిన వారికి దోచిపెట్టడానికి అడ్డగోలుగా...

- 'జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకం' లో భాగంగా అయిన వారికి దోచిపెట్టడానికి అడ్డగోలుగా రూల్స్ కు విరుద్ధంగా గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్న జగన్ రెడ్డి

- రాష్ట్ర ప్రజల భవిష్యత్ కు ఒక గ్యారెంటీని అందించే నాయకుడు చంద్రబాబు నాయుడు అయితే, రాష్ట్ర సంపద దోపిడీకి గ్యారెంటీనిచ్చే పెత్తందారు జగన్ రెడ్డి.

- జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకంలో తనకు నచ్చిన కాంట్రాక్ట్ సంస్థలు, వ్యక్తులకు ప్రజలసొమ్ము దోచిపెట్టడానికి వీలుగా ముఖ్యమంత్రి గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నాడు.

- ఫైనాన్షియల్ రూల్స్ కు విరుద్ధంగా.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఫలానా తేదీన మీకు చెల్లింపులు చేస్తామని అడ్డగోలుగా తమకు నచ్చిన సంస్థలకు గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారు.

- ఎంత మొత్తం కమీషన్లు తీసుకొని ఈ విధంగా నచ్చిన సంస్థలు..వ్యక్తులకు గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారో బురిడీ బుగ్గన సమాధానం చెప్పాలి

**రాజధాని వార్తలు, విజయవాడ:** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ జగన్ రెడ్డి సరికొత్త స్కీములు ప్రకటిస్తున్నా దని, తాజాగా ఆ కోవలో జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకానికి తెరలేపాడని, అస్మ దీయులకు అంటే తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు అడ్డగోలుగా ప్రజలసొమ్ము దోచిపె ట్టడానికి జగన్ రెడ్డి సిద్ధమయ్యాడని, పనులు చేసినా..చేయకపోయినా మెగా ఇంజనీరింగ్, పుంగనూరు పుడింగి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కంపెనీ పీఎల్ఆర్ లాంటి వాటికి దోచిపెట్టేందుకు ఏకంగా ప్రభుత్వ గ్యారెంటీలు ఇస్తూ దోపిడీ గ్యారెంటీ స్కీమ్ కు ముఖ్యమంత్రి తెరలేపాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వివరించారు.

" ప్రభుత్వ కాంట్రాక్టులు పొందిన వారికి భవిష్యత్ లో (వచ్చే ఆర్థికసంవత్సరం) ఏ రోజు ఎంత చెల్లిస్తామో వివరిస్తూ జగన్ రెడ్డి సర్కార్ ముందుగానే గ్యారెంటీ లెటర్స్ ఇస్తోంది. అలాంటి టెటర్స్ తీసుకున్న కాంట్రాక్ట్ సంస్థలు, వ్యక్తులు నేరుగా బ్యాంకుల్ని కలిసి, తమకు ఫలానా రోజు ప్రభుత్వం నుంచి ఇంత మొత్తం వస్తుందని చెప్పి రుణాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పోలవరం పనుల కాంట్రాక్ట్ పొందిన మెగా ఇంజనీరింగ్ సంస్థకు దోచిపెట్టడానికి జగన్ రెడ్డి సర్కార్ ఏకంగా 7 గ్యారెంటీ లెటర్స్ ఇచ్చేసింది.

**ఏ నిబంధనల ప్రకారం.. మెగా ఇంజనీరింగ్ సంస్థకు 7 గ్యారెంటీ లెటర్స్ ఇచ్చావు జగన్ రెడ్డి?**

మే - 8 2024న రూ.56కోట్ల చెల్లింపునకు సంబంధించి గ్యారెంటీ లెటర్ ఇచ్చారు. అలానే మే -15 2024న మరో రూ.34 కోట్లకు, అదేరోజున మరో రూ.66 కోట్లకు, మే 22, 2024న రూ.30,31,34,738 లకు గ్యారెంటీ లెటర్ ఇచ్చారు. అలానే మే 29న రూ.31కోట్లకు, ఆగస్ట్ 28, 2024న మరో రూ.35 కోట్లకు లెటర్స్ ఇచ్చారు. ఈ విధంగా సమారు రూ.255 కోట్ల చెల్లింపునకు సంబంధించి జగన్ రెడ్డి గ్యారెంటీ లెటర్స్ ఇచ్చాడు. ఈ లెటర్స్ తీసుకొని మెగా ఇంజనీరింగ్ సంస్థ వారు నేరుగా రుణాలు ఇవ్వాలని కోరుతూ కెనరా బ్యాంక్ ను సంప్రదించారు. పైకి కనిపిస్తున్న వి ఈ 7 లెటర్సే. ఇంకా తెలియకుండా ఎన్ని ఇచ్చారో తెలియదు. ఈ విధంగా ప్రభుత్వ డబ్బులు తీసుకుంటున్న మెగా సంస్థ పోలవరం పనులు చేస్తుందా అంటే అదేమీలేదు. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి పాలనలో పోలవరం పనులు నాలుగు శాతం కూడా పూర్తికాలేదంటే ఈ ప్రభుత్వం.. నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన మెగా ఇంజనీరింగ్ సంస్థ ఎంతబాగా పనులు చేస్తున్నాయో అర్థం చేసుకో వచ్చు.

**మరలా అధికారంలోకి వచ్చేది లేదని తెలిసే జగన్ రెడ్డి తన బినామీ సంస్థలు.. వ్యక్తులకు ఇలా గ్యారెంటీ లెటర్స్ రూపంలో ప్రజలసొమ్ము దోచిపెడుతున్నాడు**

ఈ ప్రభుత్వ బడ్జెట్ ఇప్పుడు 2024 మార్చి వరకే ఆమోదం పొందింది. 2024-25 బడ్జెట్ ఇంకా శాసనసభలో ప్రవేశపెట్టకముందే.. శాఖలవారీగా నిధుల కేటాయింపు జరక్కముందే జగన్ రెడ్డి ప్రభుత్వం ఏ ప్రాతిపదికన.. ఏ నిబంధనల ప్రకారం వచ్చే ఆర్థికసంవత్సరంలో ఫలానా తేదీన ఇంత మొత్తం చెల్లిస్తామని ఏ లెక్కన గ్యారెంటీ లెటర్స్ ఇస్తోంది. ఫైనాన్షియల్ రూల్స్.. బిజినెస్ రూల్స్ కు విరుద్ధంగా ఇలాలెటర్స్ ఇవ్వడం ముమ్మాటికీ చట్టవిరుద్ధం. ఇదే విషయాన్ని అధికారులు నోట్ ఫైల్ పై రాసినా.. కిందిస్థాయి అధికారులు కొందరు హెచ్చరిం చినా కూడా ముఖ్యమంత్రి ఐ డోంట్ కేర్ అంటూ నియంత్రత్వ పోకడలతో ఈ విధంగా లెటర్స్ ఇవ్వాల్సిందే అని పట్టుబట్టీ మరీ ఇలా చేస్తున్నాడు. భవిష్యత్ లో ఎలాగూ ప్రజలు తనకు..తన పార్టీకి అవకాశమివ్వరని గ్రహించే నిబంధనలకు విరుద్ధంగా ఇలా తనకు నచ్చిన వ్యక్తులు.. సంస్థలకు గ్యారెంటీ లెటర్స్ ఇప్పిస్తున్నాడు. దానికి ప్రతిఫలంగా తనకు కావాల్సినంత వాళ్లవద్ద నుంచి దోచుకుంటున్నాడు. దీనిపై పిట్టకథల మంత్రి బుగ్గన ఏం సమాధానం చెబుతాడ ని ప్రశ్నిస్తున్నాం. ఈవిధంగా గ్యారెంటీ లెటర్స్ఇవ్వడం జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకంలో భాగంగా ఇస్తున్నవో కాదో బుగ్గన చెప్పాలి.

**నచ్చిన సంస్థలు, వ్యక్తులకేనా జగన్ రెడ్డి.. పేదల ఆరోగ్యానికి గ్యారెంటీ ఇవ్వవా? రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతున్నా 1000కోట్ల బకాయిలు చెల్లించవా?**

నచ్చిన సంస్థలు... వ్యక్తులకు ఈ విధంగా దోచిపెట్టడంలో ముందున్న జగన్ రెడ్డి..అతని ప్రభుత్వం నెట్ వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించడానికి మాత్రం నిధులు లేవంటోంది. ఇప్పటికే రాష్ట్రంలోని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోతే వెంటనే వైద్యసేవలు నిలిపివే స్తామని మొత్తుకుంటున్నది నిజంకాదా? జగన్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందిస్తున్న నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.1000కోట్లకు పైబడి బకాయి ఉన్నది నిజంకాదా? ఆ మొత్తం నవంబర్ 27 లోగా (కేవలం 6 రోజుల్లో) చెల్లించకపోతే ఆరోగ్యశ్రీ వైద్యసేవలు నిలిపివేస్తామని ఇప్పటికే జగన్ సర్కార్ కు అల్టిమేటం జారీ చేసింది నిజం కాదా? కాంట్రాక్ట్ సంస్థలు.. నచ్చిన వారికి గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్న జగన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి మాత్రం ఎలాంటి గ్యారెంటీలు ఇవ్వడా? పెద్దిరెడ్డి కాంట్రాక్ట్ సంస్థ పీ.ఎల్.ఆర్.. మెగా ఇంజనీరింగ్ సంస్థలకు దోచిపెట్టడంపై ఉన్న శ్రద్ధలో సగంకూడా ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లింపులో ముఖ్యమంత్రి ఎందుకు చూపడంలేదో ప్రజలకు చెప్పాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఆసుపత్రులకు రూ.1000 కోట్లు కట్టలేని ఈ చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి కొత్తగా 'జగనన్నసురక్ష' అని కొత్త నాటకాలు మొద లెట్టాడు. మెడికల్ క్యాపులు..హెల్త్ క్యాంపులని ఎన్నాళ్లు ప్రజల్ని మోసగిస్తారు? దీనిపై వైద్యఆరోగ్య శాఖా మంత్రి విడదల రజనీ ఏం సమాధానం చెబుతుంది? ప్రజలకు వైద్యసేవలు అందించిన ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించలేని ఈ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతాడా? అలా చెప్పేవారికి సిగ్గుందా? బకాయిలు చెల్లించని పరిస్థితుల్లో నవంబర్ 27 తర్వాత పేదల ఆరోగ్యానికి గ్యారెంటీ ఏమిటి?

**వివిధ అభివృద్ధి ప్రాజెక్ట్ లు, పనులు చేసిన సంస్థలు, వ్యక్తులకు చెల్లించాల్సిన రూ.30 వేల కోట్ల సంగతేంటి జగన్ రెడ్డి?**

కావాల్సిన కాంట్రాక్టర్లకు.. నచ్చిన సంస్థలకు గ్యారెంటీ లెటర్స్ఇస్తున్న జగన్ రెడ్డి.. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కింద పనులు చేసిన కాంట్రాక్ట్ సంస్థలు, వ్యక్తులకు మాత్రం రూ.30 వేలకోట్లు బకాయి పెట్టాడు. ఈ బకాయిల చెల్లింపులు ఎప్పుడు చేస్తాడో ముఖ్యమంత్రి చెప్పాలి? ఇప్పటికే అలాంటి వారంతా రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న పనులన్నీ నిలిపివేశారు. అయినా సరే ముఖ్యమంత్రిలో చలనంలేదు. బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ), స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ విభాగం వారు ఇప్పటికే రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారు. పలుచోట్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు అందరూ బకాయిలు చెల్లించాల్సించే అంటూ చేస్తున్న పనులు ఆపేసినా జగన్ రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు చెల్లించడానికి జగన్ రెడ్డికి మనసురాదా? ఏమాత్రం పనులు చేయకపోయినా పీఎల్ఆర్.. మెగా ఇంజనీరింగ్.. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ వంటి తన వారిసంస్థలకు దోచి పెట్టడానికి మాత్రం మనసు ఉరకలేస్తుందా?

**రోడ్ల నిర్మాణ పనులు నిలిచిపోయినా.. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలమయమైనా.. కాంట్రాక్టర్లు రోడ్డు పనులు చేయమని తెగేసి చెబుతున్నా... వారికివ్వాల్సిన సొమ్ముకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?**

ఏఐబీ, ఎన్.డీ.బీ పనులకో దండం... మేం పనులు వదిలేస్తున్నామని రోడ్లు వేస్తున్న కాంట్రాక్ట్ సంస్థలు.. కాంట్రాక్టర్లు మొత్తుకుంటుంటే జగన్ రెడ్డికి కనిపించడం లేదా? చంద్రబాబు రాష్ట్రంలో ఉన్న అన్నిరకాల రోడ్లు వేయడానికి గతంలోనే అనేక చర్యలు తీసుకున్నారు. చాలావరకు ప్రధాన రోడ్లు వేయడం పూర్తైంది కూడా. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం కోసం చంద్రబాబు ఏఐబీ (ఏషియా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్), ఎన్.డీ.బీ (న్యూ డెవలప్ మెంట్ బ్యాంక్) నుంచి రూ.6400 కోట్ల రుణం తీసుకొస్తే... జగన్ రెడ్డి ఆ డబ్బులన్నీ మింగేసి, నాలుగేళ్లలో రోడ్లను నరకానికి నకళ్లుగా మార్చాడు. జగన్ రెడ్డి నిర్వాకంతో ఎన్.డీ.బీ పనులు మేం చేయమని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతున్నారు. రహదారుల కాంట్రాక్టర్లకు బకాయి లు ఇవ్వకపోవడంతో ఎవరూ రోడ్లువేయడానికి.. ఆఖరికి కనీసం గుంతలు పూడ్చటానికి కూడా ఎవరూ ముందుకు రావడంలేదు. రాష్ట్రంలో రోడ్లకు గ్యారెంటీ ఇవ్వవా జగన్ రెడ్డి? నీ పరిపానలలో గుంతల రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?

**ప్రజల దాహం తీర్చే తాగునీటి సరఫరా కాంట్రాక్టర్లకు.. వాటర్ ట్యాంకర్ల యాజమాన్యాల బకాయిల చెల్లింపులకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?**

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు, ట్యాంకర్ల యజమానులు బకాయిలు కోసం గొంతు ఎండేలా గోలపెడుతున్నారు. ప్రజలకు రక్షిత మంచినీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకర్ యజమానులకు.. ఒక్క ప్రకాశం జిల్లాలోనే జగన్ రెడ్డి రూ.130కోట్లు బాకీ పెట్టాడు. ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ట్యాంకర్ల బకాయిల చెల్లింపుకు కూడా గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?

**కోవిడ్ సమయంలో ఆసుపత్రులకు మాస్కులు... ఆక్సిజన్ సిలిండర్లు..ఇతర పరికరాలు అందించిన కాంట్రాక్ట్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?**

తాను చెల్లించాల్సిన సొమ్ము చెల్లించడు. ఏదోరకంగా బకాయిలు రాబట్టుకోవాలని ఎవరైనా ఈ ప్రభుత్వంపై కోర్టుకు వెళ్తే వారికి బెదిరింపులు. డబ్బులు ఇవ్వమని.. టెండర్లు రద్దుచేస్తామని.. ఇకపై టెండర్లు వేయకుండా అనర్హులుగా ప్రకటిస్తామని భయపెట్టడం..ఇదీ జగన్ రెడ్డి వరస. కోవిడ్ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు .. మాస్కులు, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా పరికరాలు సరఫరా చేసిన కాంట్రాక్ట్ సంస్థలకు ఇప్పటికీ జగన్ రెడ్డి బకాయిలు చెల్లించలేదు. తమకు రావాల్సిన సొమ్ము ఇవ్వాలని లేకుంటే కోర్టులకు వెళ్తామని సదరు సంస్థలు చెబుతుంటే.. వాటిని బెదిరిస్తారా? కోర్టుకు వెళ్తే టెండర్లు వేయనీయమని భయపెడతారా?

గతంలో ఏపీఎండీసీ ద్వారా ఇసుకసరఫరా చేసిన లారీ యజమానులు.. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బకాయిలకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?

ఇసుక తవ్వకాలు.. సరఫరాకు సంబంధించి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ రంగంలోకి దిగకముందు, ఏపీ ఎండీసీ ద్వారా 2019 నుంచి 2021 వరకు ఇసుక సరఫరా చేసిన లారీ యజమానులు.. కాంట్రాక్టర్లకు నేటికీ ఇసుకాసురుడు జగన్ రెడ్డి బిల్లులు చెల్లించలేదు. ఈ ముఖ్యమంత్రి మాకు బాగా శాస్తి చేశాడని వారం తా వారిచెప్పులతో వాళ్ల చెంపలే వాయించుకుంటున్నారు. ఇసుకదోపిడీతో గత నాలుగేళ్లలో రూ.40వేలకోట్లు దిగమింగిన జగన్ రెడ్డికి.. గతంలో ఇసుకసరఫరా చేసిన వారికి ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వడానికి మాత్రం చేతులు రావడంలేదు. వారికి చెల్లించాల్సిన బకాయిలకు నీ ప్రభుత్వంలో గ్యారెంటీ లేదా ఇసుకాసురా?

అన్నమయ్యప్రాజెక్ట్ దుర్ఘటనలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇవ్వాల్సిన పరిహారపు సొమ్ముకు గ్యారెంటీ లేదా జగన్ రెడ్డి?

అన్నమయ్యప్రాజెక్ట్ దుర్ఘటన రాష్ట్రప్రజలకు తెలిసిందే. జగన్ రెడ్డి అతని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కడపజిల్లాలోని చెయ్యేరు నదిపై ఉన్న అన్నమయ్యప్రాజెక్ట్ కొట్టుకు పోయి రాత్రికిరాత్రి అనేక గ్రామాలు నీట మునిగాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 33 మందికి పైగా ప్రాణాలు కోల్పోతే, వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయి రెండేళ్లు దాటింది. అయినా ఒక్కకుటుంబానికి కూడా ఈ కసాయి జగన్ రెడ్డి నేటికీ పైసాఇవ్వలేదు. ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులకు రూ.640కోట్లతో జగన్ రెడ్డి టెండర్లు పిలిచాడు. కానీ ఒక్కరూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పనులు ప్రారంభించడానికి గుత్తేదారు సంస్థ ముందుకు రావడం లేదు. జగన్ ప్రభుత్వ నిర్వాకంవల్ల అన్నమయ్య ప్రాజెక్ట్ దుర్ఘటనలో సర్వంకోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇవ్వాల్సిన పరిహారపు సొమ్ముకు గ్యారెంటీ ఇవ్వవా జగన్ రెడ్డి? ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల దిక్కులేనివిగా మిగిలిన వందల కుటుంబాలు నీ కళ్లకు కనిపించడం లేదా జగన్ రెడ్డి?

తనకు కమీషన్లు ఇచ్చే వ్యక్తులు..సంస్థలు బాగుంటే చాలు.. ప్రజలు, రాష్ట్రం ఏమైపోయినా జగన్ రెడ్డికి పట్టదు

ఈ విధంగా న్యాయంగా.. ధర్మంగా ఇవ్వాల్సిన వారికి డబ్బులివ్వకుండా తనకు కమీషన్లు ఇచ్చేవారికి... తన బినామీ సంస్థలకు.. తన పార్టీ వారికి మాత్రం జగన్ రెడ్డి అప్పనంగా ప్రజలసొమ్ము దోచిపెడుతున్నాడు. ఆ సొమ్ముచెల్లింపులకు ఏకంగా ఫైనాన్షియల్ రూల్స్ కు విరుద్ధంగా గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నాడు. ఈ విధంగా లెటర్స్ ఇవ్వడం ఎంతవరకు సరైందో ముఖమంత్రి.. పిట్టకథల మంత్రి బుగ్గన సమాధానం చెప్పాలి. ఈ విధంగా గ్యారెంటీ లెటర్స్ ఇవ్వడం జగనన్న దోపిడీ పథకం కాక మరేమిటి? ప్రజల ఆరోగ్యం.. గుంతలమయమైన రోడ్లు... తాగునీటిసరఫరా...ఇసుకసరఫరా.. కోవిడ్ సమయంలో వైద్యపరికరాలు అందించినవారు.. అన్నమయ్య ప్రాజెక్ట్ బాధితులు.. వీళ్లెవరూ జగన్ రెడ్డికి కని పించరు. వారు ఏమైపోయినా.. ఆఖరికి రాష్ట్రమే చంకనాకిపోయినా ఈ ముఖ్య మంత్రికి పట్టదు. తనబినామీలు...తన మంత్రులు.. తన ఎమ్మెల్యేలు.. తనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్ట్ సంస్థలు బాగుంటేచాలు.. వారికి దోచిపెట్టడమే నిజమైన ప్రజాసంక్షేమం అన్నట్టు వ్యవహరిస్తున్న జగన్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాసంక్షేమ పాలన? జగన్ రెడ్డి కొత్తగా తీసుకొచ్చిన 'జగనన్న దోపిడీ గ్యారెంటీ స్కీమ్' అసలు గుట్టుని ప్రజలు గ్రహించాలి. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కు గ్యారెంటీ అందించే ప్రజా నాయకుడు చంద్రబాబు అయితే, రాష్ట్ర సంపద ప్రజలసొమ్ము దోపిడీకి గ్యారెంటీనిచ్చే పెత్తందారు జగన్ రెడ్డి అనే నిజాన్ని ప్రతిఒక్కరూ తెలుసు కోవాలి. ఎంతమొత్తం కమీషన్లు తీసుకొని ఈ విధంగా నచ్చినసంస్థలు..వ్యక్తులకు గ్యారెంటీ లెటర్స్ ఇస్తున్నారో బురిడీ బుగ్గన సమాధానం చెప్పాలి " అని పట్టాభిరామ్ డిమాండ్ చేశారు.

RAJADHANIVARTALU.COM

# తాగకుండానే కిక్ ఎక్కించే రేట్లు




**రాజధాని వార్తలు, డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మందుబాబులకు తాగకుండానే కిక్ ఇచ్చేలా రేట్లు పెంచింది. గతంలో రూపాయల్లో విధించే పన్నును శాతాల్లోకి మారుస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ చెప్పారు. ట్యాక్స్‌ను సవరించాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల అన్ని మద్యం బ్రాండ్లపై ఒకే రకమైన భారం పడుతుంది.

క్వార్టర్ సీసాపై రూ. 10, ఫుల్ బాటిల్‌పై రూ. 20 పెంచుతూ ఎక్సైజ్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధానంతో కొన్ని రకాల మద్యం బ్రాండ్లపై ధరలు తగ్గుదల కనిపించింది. అయితే అవి ఇక్కడ అందుబాటులో లేకపోవడం గమనార్హం. వీటిని ఎక్కువ మంది కొనుగోలు చేయకపోవడం వల్ల వాటి ధరలు తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వ్యాట్ వసూళ్లలో మార్పులు తీసుకురావడం వల్ల తరచూ విక్రయించే బ్రాండ్లపై కొంత భారం పడింది. క్వార్టర్ బాటిల్‌పై రూ. 10-40 , హాఫ్ బాటిల్‌పై రూ. 10-50 వరకూ, ఫుల్ బాటిల్‌పై రూ. 10-90 వరకూ ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. మద్యం బాటిళ్లపై ఉన్న ఐఎంఎఫ్ఎల్ ఆధారంగా పన్నుల శాతాల్లో మార్పులు కనిపిస్తున్నాయి.

ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ. 2,500 లోపు ఉంటే దానిపై 250శాతం, రూ. 2,500 దాటితే దానిపై 150శాతం పన్నులు విధించినట్లు తెలిపారు. బీరుపై 225%, వైన్‌పై 200%, విదేశీ మద్యంపై 75% ఎఆర్ఈటీ ఉంటుందని పేర్కొన్నారు. విదేశీ బ్రాండ్ల పై ఉన్న ధరలను చాలా కాలంగా పెంచలేదని, వాటి రవాణా, ఇతర ఖర్చుల ఆధారంగా ప్రస్తుతం పెంచామన్నారు.

గతంలో 180ఎంఎల్ లిక్కర్ సీసా ధర రూ. 150 కాగా ప్రస్తుతం అలాగే ఉంది. అయితే 750 ఎంఎల్ మద్యం బాటిల్ ధర గతంలో 800 కాగా ఇప్పుడు కూడా అలాగే స్థిరంగా ఉంది. కొన్ని 180ఎంఎల్ లిక్కర్ బ్రాండ్ల పై రూ. 200 నుంచి రూ. 210 పెరిగింది. అంటే రూ. 10 అదనంగా చెల్లించాలి. కొన్ని 750 ఎంఎల్ లిక్కర్ సీసా ధర గతంలో రూ. 4330 ఉండగా ప్రస్తుతం రూ. 5450కి పెరిగింది. అంటే.. రూ. 1120 పెరిగిందన మాట. ఇలా కొన్నింటిపై ట్యాక్స్ ప్రభావం పడితే.. మరి కొన్నింటిపై స్థిరంగా కొనసాగుతోంది.

# అదిరి పోయే .. బీజేపీ మేనిఫెస్టో

**రాజధాని వార్తలు, డెస్క్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలతో ప్రజలను ఆకర్షించగా, టీబీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మేనిఫెస్టోలకు ధీటుగా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా కమలనాథులు మేనిఫెస్టో రూపొందించినట్లు సమాచారం.



తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ 'మోదీ గ్యారంటీ' నినాదంతో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించింది. నారీ శక్తి పేరిట అమలు చేస్తున్న పథకంలో భాగంగా ప్రతీ వివాహితకు ఏడాదికి రూ.12 వేలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ప్రకటించింది. కౌలు రైతులకు ప్రయోజనం చేకూర్చే హామీ కూడా ఇవ్వనుంది. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ జాబ్ క్యాలెండర్, అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఆయుష్మాన్ భారత్ పథకంలో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం హామీ ఇచ్చింది. ప్రతి వ్యక్తికి జీవిత భీమా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలకు ఇళ్లు హామీని కూడా మేనిఫెస్టోలో పొందుపరిచింది. ఐఐటి ఎయిమ్స్ తరహాలో విద్యాసంస్థల ఏర్పాటు, రజక, నాయిబ్రాహ్మణులకు ఫ్రీ విద్యుత్ పథకం ,బీసీ సబ్ ప్లాన్ అమలుపై కూడా హామీ ఇచ్చారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విడుదల చేస్తారు.

ధరణి పోర్టల్ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములు లాక్కుని పెద్ద కుంభకోణానికి పాల్పడిందని ప్రచారం చేస్తున్న కమలనాథులు తమ మ్యానిఫెస్టోలో ప్రత్యామ్నాయం చూపుతారని అంతా భావిస్తున్నారు. మరో రెండు వారాల్లో ఎన్నికలు ఉండటంతో బీజేపీ తన మేనిఫెస్టోని రూపొందించింది.

# విజయశాంతికి ఎన్నికల బాధ్యతలు !



**రాజధాని వార్తలు, డెస్క్:** తెలంగాణ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్ర ప్రచార ప్లానింగ్ కమిటీని15 మంది సభ్యులతో ఏర్పాటు చేయగా, ఈ కమిటీ చీఫ్ కో ఆర్డినేటర్ బాధ్యతలను కొత్తగా పార్టీలో చేరిన విజయశాంతికి అప్పగించింది. కాంగ్రెస్ ప్రచార ప్లానింగ్ కమిటీ కన్వీనర్లుగా సమరసింహారెడ్డి, పుష్పలీల, మల్లురవి, కోదండరెడ్డి, నరేందర్ రెడ్డి, యరపతి అనిల్, రాములు నాయక్, పిట్ల నాగేశ్వరరావు, ఒబేదుల్లా కొత్వాల్, రమేష్, పారిజాత రెడ్డి, సిద్దేశ్వర్, రామ్మూర్తి నాయక్, అలీ బిన్ ఇబ్రహీం, దీపక్ జాన్ లను నియమించారు. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలు తెలంగాణలో మకాం వేసారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ పది రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. బీజేపీలో క్రియాశీలకంగా పని చేసిన విజయశాంతి తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కొంత కాలంగా బీజేపీ నుంచి విజయశాంతి బయటకు వస్తారని, కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం సాగింది. కానీ, విజయశాంతి అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో విజయశాంతి కాంగ్రెస్ అభ్యర్థిగా మెదక్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పుడు ప్రచార -ప్లానింగ్ కమిటీ చీఫ్ కో ఆర్డినేటర్ బాధ్యతలను విజయశాంతికి అప్పగించటం ద్వారా కాంగ్రెస్ పార్టీలో విజయశాంతికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది.

**S RICE TRADERS**
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయిర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిన్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్స్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan